3. పదార్థము - కాంతి

కొడవటిగంటి కుటుంబరావు

శక్తిని అలలద్వారా పంపకం చెయ్యటానికీ, బాణాలద్వారా పంపకంచెయ్యటానికీ మధ్యగల ఒక తేడాను మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. మనంనీటిలో రాయివేస్తే, రాయిపడిన చోట అయుందేరే అలలాగా అలలుగా ఉంటుంది. అంటే, నీటిలో ఏర్పడే "ఉచ్చనీచలు" హెచ్చుగా ఉంటాయి. అలా అన్నివైపులా విస్తరించిపూరు వెళ్ళినకొద్దీ ఈ ఉచ్చనీచల మధ్య వ్యత్యాసం తగ్గిపోతుంది.

ఈ విషయం మనం చాలా సులువుగా చూడవచ్చు. రాయిపడినచోట బయలుదేరే అల చాలాదూరం వెళ్ళిపోతుంది. అయితే ఆ కాళ్ళకి అంత తప్ప నీరుకాదు. అయితే నీటిమీద తేలే గడ్డిపరకలు మొదలైనవి అల యొక్క ఉచ్చ తమ దాకా వచ్చినప్పుడు పైకి లేచి, నీరు దాగానే కిందికి దిగిపోతాయి. ఈ విధంగా ఆపరకలు అలలునిలిచిపోయినదాకా, పైకీ కిందికీ ఆడుతుంటాయి- అంతేగాని అలతో పాటు దూరం వెళ్ళవు. ఇలా నీటిమీద తేలేపదార్థం పైకీ కిందికీ ఆడటం, రాయిపడ్డ చోటికి సమీపాన చాలా హెచ్చుగానూ, దూరం పోయినకొద్దీ తక్కువగానూ ఉంటుంది.

దీనివల్ల అలలు దూరం వెళ్ళినకొద్దీ బలహీనపడతాయని తెలుసుకోవచ్చు. అయితే ఎంతబలహీనపడిన అలకూడా తన మార్గంలో తేలే ప్రతి నలుసునూ అంతో ఇంతో ఆడిస్తుంది.

ఇక బాణాలను తీసుకుందాం. అన్నివైపులకూ బాణాలు విసరగలయంత్రం ఒకటి ఉన్నదనుకుందాం. ఈ బాణాలు ఎంత దూరం వెళ్ళినా ఒకే వేగంతో పోతాయి. (మనం మామూలుగా వేసే బాణాలు వేగం తగ్గి పడిపోవటానికి కారణాలు గాలియొక్క ప్రతిఘటనా, భూమియొక్క ఆకర్షణా) అయితే వీటి శక్తిలో తప్పుదల ఇంకోవిధంగా కలుగుతుంది. బాణాలు వదిలే యంత్రానికి దూరంగా వెళ్ళిన కొద్దీ బాణానికీ బాణానికీ మధ్య ఉండే ఎడం జాస్తి అవుతుంది. తొలిన చిన్న వస్తువులను యంత్రానికి చాలా దూరంలో ఉంచితే వాటికి ఒక్క బాణమూ తగలక పోవచ్చు. అలల విషయంలో ఇది వర్తించదు. ఇప్పుడు ఒక చిన్న ఉదాహరణ తీసుకుందాం. చీకటిలో ఒక చిన్న వత్తి దీపం ఉందనుకుందాం. దాని సమీపంలో ఒక వస్తువును ఉంచినట్టయితే దీపం కిరణాలు దానిమీదపడి ఆ వస్తువు మనకు కనిపిస్తుంది. ఆ వస్తువును దీపానికీ దూరం తీసుకుపోయిన కొద్దీ దానిపైనపడే కాంతి తగ్గుతుంది. దీపం తాలూకు కిరణాలు అలల లాంటివైతే కాంతి అలలు దూరం వెళ్ళిన కొద్దీ బలహీన మవుతున్నాయనుకోవాలి; అవి బాణాల లాటివైతే వస్తువును దూరం తీసుకు పోయిన కొద్దీ దానిమీదపడే కాంతి కిరణాల సంఖ్య తగ్గుతున్నదనుకోవాలి.

ఇందులో ఏది నిజమన్నదే ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం మన నిత్య జీవితంలోనే కనిపిస్తుంది. మనం బట్టలకు రంగువేసినప్పుడు కొన్ని రంగులు వెలిసిపోతాయి; అలాటి రంగులు సూర్యకాంతివల్ల రాసాయనికమైన మార్పులు చెంది విరిగి పోతాయి. బట్ట అంతా ఒక్కసారిగా ఎందుకు వెలవదు? కొంత రంగును "విరిచిన" సూర్యకాంతి మిగిలిన రంగును ఎందుకు "విరవదు"? రంగు తాలూకు అణువులు బట్ట అంతటా పరుచుకుని ఉంటాయి. అణువులలో హెచ్చుతగ్గులేమీ ఉండవు. సూర్యకాంత అలల రూపంలోనే వచ్చి ఆ అణువు లన్నిటినీ సమంగా తాకి ఉంటే అన్ని అణువులూ రాసాయనికంగా మారవలసిందే. కాని అలా జరగటంలేదు. చాలా దూరంనుంచి వచ్చి తగిలే బాణాలలాగే సూర్యకిరణాలు కొన్ని రంగు అణువులనే తాకి "విరిచేస్తున్నాయి". మిగిలిన వాటిలో కొన్ని మరకొంతకాలానికి కిరణాలకు గురి అవుతున్నాయి. అన్ని రంగు అణువులూ "విరి" పోవటానికి చాలా కాలం పడుతున్నది.

ఈ విషయాన్నే శాస్త్రవేత్తలు శాస్త్రీయంగా రుజువు చేశారు. బెర్లిన్‌కు చెందిన ప్రొఫెసర్ మాక్స్ ప్లాంక్ అనే ఆయన "క్వాంటమ్" సిద్ధాంతం ప్రతిపాదించాడు (1900). మనం ఇంతకుముందు అనుకున్న ఉదాహరణలో వత్తి దీపం తాలూకు కిరణాలు ఎంతదూరం వెళ్ళినా, వాటి శక్తి ఏ మాత్రమూ తగ్గదు. కాని అవి పలచబడిపోతాయి; ఒక కిరణానికి మరొక కిరణం ఎదమవుతుంది.

ఇంతేకాదు. పదార్థంమీద కాంతి పడినప్పుడు దాని తాలూకు శక్తిని పదార్థం చిన్న చిన్న "తునకలు"గా స్వీకరిస్తుంది. ఒక "తునకకు" తక్కువ స్వీకరించబడదు. ఆ "తునకే" క్వాంటమ్! పదార్థంలో అవిభాజ్యమైన అణువు లున్నట్టే, శక్తిలో కూడా అణురూపం ఉన్నదని ప్లాంక్ నిరూపించాడు.

పదార్థం తాలూకు అణువులన్నీ ఒకటికావు: నీటి అణువులు తేలిక, సీసం అణువులు బరువు; యురేనియం అణువులు ఇంకా బరువు. అలాగే "కాంతి తునకల" ప్రమాణం కూడా కిరణాల రంగునుబట్టి మారుతుంది. కాంతి కిరణాల "కంపనం" ఎంత హెచ్చితే "క్వాంటమ్" కూడా అంత హెచ్చుగా ఉంటుంది.

ఈ విషయాలు శాస్త్రీయంగా రుజువయేసరికి "అలల" సిద్ధాంతంతో పని తీరిపోయినట్టే కనిపించింది- కిరణాలకూ, బాణాలకూ ఒకేమాట వాడినవాళ్ళు బొత్తిగా తెలివితక్కువవాళ్ళు కారని తేలిపోయింది. అయితే మరి "న్యూటన్ రింగులు" ఎలా ఏర్పడుతున్నట్టు? కాంతి "కణాలు" అలల లాగా ఎలా ప్రవర్తించగలుగుతున్నాయి?

ఈ ప్రశ్నకు సమాధానం రావటానికి చాలాకాలం పట్టింది. కాని చివరకు సమాధానం వచ్చింది. పదార్థం గురించీ, శక్తినిగురించీ 19 వ శతాబ్దంలో ఉండిన అభిప్రాయాలు పరిణామం చెందేదాకా ఈ సమాధానం లభ్యం కాలేదు.

పదార్థం యావత్తూ అణువుల రూపంలో ఉంటుందనీ, అణువులలో ఒకేరకం పరమాణువులుగాని, రాసాయనిక సంయోగం చెందిన వేరు వేరు పరమాణువులుగాని ఉంటాయనీ, శక్తి అన్నది పదార్థాన్ని ఆశ్రయించి ఉంటుందనీ 19 వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు భావించారు.

కాని, పరమాణువు అవిభాజ్యం కాదనీ, దానిని కూడా "పగలగొట్టి" వచ్చుననీ, ఆ పరమాణువులలో ఎలెక్ట్రాన్లూ, ప్రోటాన్లూ, న్యూట్రాన్లూ ఉంటాయనీ రుజువుకాగానే పదార్థం గురించి శాస్త్రజ్ఞుల అభిప్రాయాలు తారుమారయాయి. ప్రతి పదార్థం తాలూకు పరమాణువులలోనూ ఎలెక్ట్రాన్లున్నాయి. మరొకవంక ఈ ఎలెక్ట్రాన్ల ప్రవాహమే విద్యుచ్ఛక్తిఅనిరుజువయింది. ఎలెక్ట్రాన్లు విద్యుచ్ఛక్తి "కణాలు" కావటమేగాక వాటి వెంబడి అయస్కాంతశక్తి కూడా ఉంటున్నట్టు రుజువయింది. విద్యుద్వాహంలో ఎలెక్ట్రాన్లు ముందుకూ వెనకికూ ప్రవహించినప్పుడు రేడియో తరంగాలు ఉత్పత్తి అవుతున్నట్టు స్పష్టమయింది. రేడియో తరంగాల లాంటివే కాంతి తరంగాలు కూడా. అవి విద్యుదయస్కాంత తరంగాలు! రేడియో తరంగాల తరవాతే కంటికి కనబడని "ఇన్‌ఫ్రారెడ్" తరంగాలు - ఎర్రరంగు కుదురువ ఉండేవి - వస్తున్నాయి. వాటి తరువాతే కంటికి కనబడని "అల్ట్రావయొలెట్" (ఊదా కు ఎగువగా ఉండేవీ), ఆ తరవాత ఎక్స్‌కిరణాలూ వస్తున్నాయి. రేడియో తరంగాల నుంచి ఎక్స్ కిరణాలకు వెళ్ళినకొద్దీ తరంగాల నిడివి తగ్గి, 'కంపనం' హెచ్చుతున్నది. అందుచేతనే ఎక్స్ కిరణాల శక్తి హెచ్చు. అవి ఇనుము వంటి బరువైన పదార్థాన్ని సయితం చాలా అంగుళాల మేరసులువుగా చొచ్చుకు పోతాయి.

ఇంతకు పూర్వమే మనం కాంతి కిరణాలుబాణాలలాంటివనిరుజువైనట్టు చెప్పి, వివిధ రకాల ప్రసారాన్ని తరంగాలని అంటున్నాం. దానికి సమాధానమేమంటే ఈ కిరణాలు బాణాలలాగానూ, తరంగాలలాగానూ కూడా ఉండటమే. ఈ రెండు రూపాలలోనూ ఒకేసారి కాంతి ఎందుకుంటున్నదన్న విషయం శాస్త్రజ్ఞులు తెలుసుకోవటానికి ఊపకలించినది పరమాణువు అంతర్భాగానికి సంబంధించిన జ్ఞానం.

ఎందుకంటే పరమాణువు అంతర్భాగంలో జరిగే మార్పులను అనుసరించే ఈ రకరకాల కిరణాలు ఉత్పత్తి అవుతున్నాయి. పరమాణువు ఏకం, అవిభాజ్యం అనుకున్నంతకాలమూ కిరణాలు అర్థం కానేలేదు. పదార్థమూ శక్తి వేరువేరుగా ఉండిపోయాయి.

మన ఈ హాలులో పదార్థమంటే చలనం లేనిది, జడమైనది. కొండలు కదలవు, చెంబులూ, కుర్చీలూ, పెన్సిళ్ళు నిశ్చలంగా ఉంటాయి. కాని, పదార్థం తాలూకు "మూల పదార్థాలు" పరమాణువులూ, అందులోని ఎలెక్ట్రాన్లూ ఎన్నడూ నిశ్చలంగా లేవు. ఎలెక్ట్రాన్‌ను కాస్సేపు ఆపలేం! అణువులూ, పరమాణువులూ, ఎలెక్ట్రాన్లూ మొదలైనవి మనం 'పదార్థం' క్రింద గుర్తించగలం. కాని వాటి ప్రవర్తనానికి సూక్ష్మ పదార్థాలు అడ్డం తగిలిన, అవి సూక్ష్మమైన మార్గం గుండా పోవలసివచ్చినా, కిరణాలలాగే కిరంగులు (వలయాలు) ఏర్పడతాయని 20 వ శతాబ్దంలో రుజువు చేయబడింది! కాంతి కిరణాలను శక్తి కింద జమచెయ్యాలో, పదార్థం కింద జమ చెయ్యాలో (అంటే, తరంగాలుగా భావించాలో, బాణాలుగా పరిగణించాలో) తెలియక సతమతయయే శాస్త్రజ్ఞులకు పెద్ద బెడద తీరిపోయినట్టయింది.

దీనివల్ల కాంతికీ పదార్థానికీ తేడా లేదని భావించరాదు. పదార్థం అతి సూక్ష్మరూపంలో ఉన్నప్పుడు సృష్టించే తరంగాలకూ కాంతి తరంగాలకూ చాల వ్యత్యాసాలున్నాయి. వాటికి సామ్యం ఉండటం మటుకే గమనించాలి. కాంతిని తరంగాలు అనుకున్నప్పుడు, అవి కేవలతరంగాల లాటివని గాని, నీటిలో తరంగాల లాటివని గాని అనుకోరాదు. ఎందుకంటే ఈ తరంగాలు పదార్థం సహాయంలేకుండా ప్రసారం కావు. అలాగే కాంతి కిరణాలను పదార్థం అనుకున్నప్పుడు మనం నిత్యం చూసే జడపదార్థమని అనుకోరాదు. కాంతి కిరణాలను అర్థం చేసుకునేటందుకు మన నిత్యజీవితానుభూతి చాలదు.

శాస్త్రజ్ఞులు పరమాణువు అంతర్భాగాన్ని ఛేదించి రకరకాల సూక్ష్మకణాలతో ప్రయోగాలు ఆరంభించినాక ఏ కిరణాలను కాంతి కింద జమకట్టాలో, దేన్ని పదార్థం కింద జమ కట్టాలో తెలియక సతమతమైనారు. వేగోడ్ కిరణాల వెంట ఋణ విద్యుత్తు ఉండటంచేత అవి పదార్థంగా జమచేయ బడ్డాయి. 1913 దాకా ఎక్స్ కిరణాలు కాంతికిరణాలాటివని రుజువు కాలేదు; గామా కిరణాలకున్నసూక్ష్మమైన తరంగాలతో కూడుకున్న కాస్మిక్ కిరణాలు చాలకాలం కాంతి కిరణాలవంటివేనని శాస్త్రజ్ఞులు అపోహపడ్డారు. ఈ అపోహకు ఒక కారణం కాస్మిక్ కిరణాల వేగం కాంతి కిరణాల వేగానికి చాలా సన్నిహితంగా ఉండడమే.

ఇది ఇలా ఉండగా శక్తికీ పదార్థానికీ గల తేడా క్రమంగా అంతర్ధానం కాసాగింది. "పదార్థం ఘనీభవించిన శక్తి" అని శాస్త్రజ్ఞులు ప్రవచించటమే గాక అణుశక్తి ప్రయోగాల ద్వారా రుజువు చేశారు. మామూలు బాంబులలో లాగా రాసాయనిక మైన మార్పులేమీ రాకుండానే అణువుబాంబులో పదార్థమే శక్తిగా మారుతుంది. అయితే శక్తిని పదార్థంగా మార్చవచ్చుననీ, అది సాధ్యమవుతుందనీ ఎవరూ కలలోకూడా భావించి ఉండలేదు. ఆ విషయం సిద్ధాంతీకరించినది బాడుదిరాక్ అనే గణితజ్ఞుడు. ఈ సిద్ధాంతాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు ప్రయోగంద్వారా రుజువు చేశారు. ఒక గామా కిరణాన్ని ఎలెక్ట్రాన్ కిందా, పాజిట్రాన్ కిందా వారు విడగొట్టారు!

కాంతికి సంబంధించిన పరిశోధనలు ఇంకా ఎన్నో జరిగాయి. డాక్టర్ సి. వి. రామన్ "రామన్ ఎఫెక్ట్" కనిపెట్టి నోబుల్ బహుమానం పొందాడు. అయితే, మైకేల్సన్, మోర్లీ అనే ఇద్దరు శాస్త్రవేత్తలు ఒక విచిత్రమైన ప్రయోగం చేసి విఫలులైనారు. వారిప్రయోగంనుంచి సాపేక్ష సిద్ధాంతం గురించి తెలుసుకుందాం.

గ్రంథసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

21 వ ఆంధ్రాయుర్వేద పరిషన్మహాసభల వైజ్ఞానిక సంచిక

ఆంధ్రాయుర్వేదపరిషత్తు విజయవాడవారు, 1955 అక్టోబరు 16, 17, 18 తేదీలలో విజయవాడలో జరిపిన 21 వ పరిషన్మహాసభ సందర్భంలో ప్రకటించిన ప్రత్యేక సంచిక.

ఇది మూడుభాగాలలో వుంది. మొదటిభాగంలో పరిషన్మహాసభలోనూ, అదే సందర్భంలో నిర్వహించబడిన అఖిలభారత ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల మహాసభ, అఖిలభారతీయ ఆంధ్ర ఆయుర్వేద వైద్య మహాజనసభ, విద్యుదాయుర్వేద వైద్య పరిషత్సమితులలో ప్రాంతీయులు, అధ్యక్షులు, ఆహ్వాన సంఘం వారు యిచ్చిన ఉపన్యాసాలు ఇవ్వబడ్డాయి.

మూడోభాగంలో ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు చరిత్ర, పరిషన్నిర్వాహకుల కొందరు ప్రసిద్ధ వైద్యులు, పూర్వవైద్యుల సంక్షిప్త జీవన లివ్వబడ్డాయి.

రెండో భాగంలో వివిధ వ్యాధుల చికిత్సలో ఆయుర్వేద వైద్య విధానాలను వివరిస్తూ సుప్రసిద్ధులయిన ఆయుర్వేద వైద్యులు వ్రాసిన పలు వ్యాసాలున్నాయి. ఆయుర్వేద మహోపాధ్యాయ శ్రీ తి. ప. రామానుజ స్వామిగారి ఆయుర్వేద చికిత్సా తత్త్వము, వైద్య రాజ పాలంకి సూర్యనారాయణ కవిగారి ఆయుర్వేదీయ చికిత్సలూ, పత్థ్యములూ, ఆయుర్వేదాచార్య శ్రీ ము. వెంకటశాస్త్రిగారి ఆయుర్వేద శారీరమూ - తద్విశిష్టత, అజీర్ణవ్యాధినిగూర్చి ఆయుర్వేద విశారద శ్రీ భ. వెంకటాచార్యులుగారి వ్రాసిన వ్యాసము, ప్రాచీన భారతీయ శస్త్రచికిత్స, కుష్ఠు, లివర్ అండ్ స్లీన్ వ్యాధులు గురించిన వ్యాసాలు మాత్రమేగాక ఈ భాగంలో ఇంకా ఇతర వ్యాసాలుకూడా వున్నాయి.

ఆంధ్ర ఆయుర్వేద వైద్యుల చిత్రపటాలు శతాధిక సంఖ్యలో సేకరించబడినాయి. రమారమి నాలుగువందల పుటల (క్రౌన్ ఫోలియో) సంచిక వెల మూడు రూపాయలు మాత్రమే.

ప్రతులకు: ఆంధ్రాయుర్వేద పరిషత్తు, విజయవాడ.

"అన్నాకరెనినా"పై ఆధారపడిన చిత్రం

టాల్‌స్టాయ్ నవల "అన్నాకరెనినా" ఆధారంగా ఒరిస్సా బాలల చలనచిత్ర సంఘంవారు, చిత్రం తయారుచేశారు. ఒరిస్సా విద్యామంత్రి శ్రీ రాధానాథ్‌రథా సమక్షంలో ఇటీవల ఆచిత్రం ప్రత్యేకంగా ప్రదర్శింపబడింది.

'బాలనర్తకి'



పేరు దుర్గ. వయసు ఆరేళ్లు. ఊరు ఖమ్మం. వేలాది జనం ఉన్న మహాసభల్లో పాల్గొని చక్కగా నృత్యంచేసి అందరి మన్ననలూ పొందుకోంది. పక్కన డప్పు వాయిస్తున్నది కూతురు వెంకన్న. స్వయంగా వాయిద్యం నేర్చుకొని, అందరినీ మెప్పిస్తున్న ఘటికురాలయిన. ఇద్దరూ ఇలాగే పది కాలాలపాటు ప్రజాసేవ చేయాలని ఆశించుదాం.

సినిమా

"అలీబాబా 40 దొంగలు"

అరేబియన్ నైట్స్ కథ ననుసరించి మోడరన్ థియేటర్స్‌వారు నిర్మించిన "అలీబాబా, నలభైదొంగలు" చిత్రం ఆంధ్రదేశంలో ఫిబ్రవరి 9 వ తేదీన విడుదలయింది.

దీని కథా భాగం క్లుప్తంగా ఇది: ఒక్క కాసింఖాన్ ద్రోహంవల్ల పేదవాడు కష్టపడుతున్న అలీబాబాకు చిత్రంగా అద్భుతమైన ధనసంపదలు లభిస్తాయి. అబూహుసేన్ అనే దొంగలనాయకుడు అందరినీ కొల్లగొట్టి సంపాదించిన ధనమూ, నగలూ, బంగారమూ ఒక గుహలో దాచి పెట్టి వుండగా, యాదృచ్ఛికంగా అలీబాబా కంటపడుతుంది. ఆ గుహలోనికి వెళ్లడానికి, బయటికి రావడానికి వున్న రాతితలుపు "తెరుచుకో సేసేం" అన్నపుడు తెరుచుకుంటూ, 'మూసుకో సేసేం' అన్నపుడు మూసుకుంటూ వుంటుంది. లోపల (కొందరు కూలీలు ఈ మాటలు విన్నపుడు తలుపు మూస్తూ తెరుస్తూ వుంటారు.)

అలీబాబా జాగ్రత్తగా ధనవంతుడవడం తెలుసుకొన్న కాసింఖాన్ అలీబాబాను మోసగించి ధనం వచ్చిన మార్గం తెలుసుకుంటాడు. కాని ఆ గుహలోనికి వెళ్ళిన తర్వాత బయటికి వచ్చేయడుకు 'మంత్రం' మర్చిపోతాడు. దొంగల చేతుల్లో చిక్కుకుని హతుడవుతాడు. అలీబాబా గుహలోని ప్రవేశించి, అన్నశేషాన్ని తీసుకువస్తాడు. దొంగలు అలీబాబాపై కక్షసహిస్తారు. ఈ లోగా అలీబాబా తన అన్న కాసింఖాన్ స్థానంలో అమిరవుతాడు.

అబూహుసేన్ నూనె వ్యాపారి నేమంతో 40 పీపాలలో తన 40 దొంగలను కూర్చోపెట్టి, అలీబాబా భవనానికి వస్తాడు. అవన్నీ నూనె జాడీలనిచెప్పి, రాత్రికి ఆశ్రయ మడుగుతాడు. ఇతని కుట్రను గమనించిన అలీబాబా ప్రేయసి మార్జియానా నాట్యంలో అబూహుసేన్‌ని మధ్య పెడుతూ పీపాలను జలపాతంలోకి తోసివేయిస్తుంది. కాని మార్జియానాను తీసుకుని అబూహుసేన్ గుర్రం మీద ఉడాయిస్తాడు. అలీబాబా వెంటపడతాడు. గుహలో హోరాహోరీ యుద్ధంజరిగిన తర్వాత అబూహుసేన్ అంతమవుతాడు. అలీబాబా మార్జియానాలు వివాహమాడతారు.

దక్షిణభారతదేశంలో ప్రప్రథమంగా గేవాకలర్‌లో నిర్మించిన చిత్రమిదే. తమిళంలో తీసినచిత్రాన్ని తెలుగులో డబ్ చేశారు. భానుమతి తప్ప మిగితా వారంతా తమిళనటులే. డబ్బింగ్ కొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతిన్నది. ఉదాహరణకు దొంగల నాయకుడి పెదవుల కదలికకు మాటలకు పొంతికలేదు.

కథకు గేవాకలర్ ఎంతో అనుకూలమైనదైనప్పటికీ, నిర్మాతలు సరిగా ఉపయోగించుకోలేకపోయారు. రంగులు అతికినట్లుగావున్నాయి. డాక్యుమెంటరీగా ప్రభుత్వం తీసిన 'భారతిదర్శన్' లోరంగులు ఇంతకన్నా ఎంతో బాగున్నాయి.

సంభాషణలు సొంపుగా లేవు. డబ్బింగ్‌లో పెదవుల కదలికకు అనుకూలంగా సంభాషణలు రాయాలి కాబట్టి అసహజమైనపదాలు, అసహజమైన సంభాషణలు తయారైనాయి. పాటలలో సాహిత్యం నాసికంగా వుంది. సంగీతం చాలచోట్ల పాత హిందీపాటలకు మక్కీకి మక్కీ అనుకరణ. నాట్యాలుకూడా ఆకర్షణీయంగా లేవు.

చిత్రం నిండా కత్తిసాములు, "సాహసకృత్యాలు" కొల్లలు. ఇలాంటివి నచ్చే జనాన్ని ఈ చిత్రం ఎంతైనా ఆకర్షించగలదు.

చిత్రానికి దర్శకత్వం వహించింది శ్రీ టి. ఆర్. సుందరం. సంభాషణలు ఆముద్ర రచించారు. కొన్ని పాటలు శ్రీ తోలేటి రాశారు. వారి పరణం తర్వాత మరికొన్ని పాటలు పరుచ్చ రాశారు. సంగీతం శ్రీదక్షిణామూర్తి. పద్మిని, పాయి, సుబ్బులక్ష్మీల నాట్యాలున్నాయి.

అఫనాసీ నికిటిన్ చిత్రనిర్మాణం

బొంబాయికి రష్యన్‌బృందం రాక

భారతదేశానికి ప్రాచీన కాలంలో వచ్చిన రష్యన్ యాత్రికుడు అఫనాసీ నికిటిన్‌జీవితంపై భారతరష్యన్ చిత్ర నిర్మాతలు కలిసి నిర్మించదలచినచిత్రం ప్రారంభిక ఏర్పాట్లను చూడ్డానికి డైరెక్టర్ ప్రోనిన్, రచయిత్రి స్మిర్నోవా, రుబాని డేమొరాబాలతో కూడిన రష్యన్‌బృందంవారుఇటీవల బొంబాయి వచ్చారు. భారతదేశం తరఫున ఈ చిత్రనిర్మాణంలో సుప్రసిద్ధ నిర్మాత, డైరెక్టర్ శ్రీ ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ పాల్గొంటున్నారు.

రష్యన్ బృందంవారు మన దేశంలో రెండు నెలలపాటు పర్యటించి, హైదరాబాద్, వీదర్, అజంతా, ఎల్లోరా మున్నగు చోట్లకొన్ని "షాట్లు" తీసుకుంటారు. అబ్బాస్‌తో కలిసి స్క్రిప్ట్ రచనకు తుది స్వరూపం ఇస్తారు.

ఈ చిత్రం భారతసోవియట్ ప్రజల చరిత్రను చూపుతుందని, 15 వ శతాబ్దానంనుంచి ఉభయదేశాల ప్రజలు స్నేహితులనే విషయాన్ని వ్యక్తం చేస్తుందని ప్రోనిన్ చెప్పారు.

చాప్లిన్ కొత్తచిత్రం

సుప్రసిద్ధ చిత్ర నిర్మాత చార్లీ చాప్లిన్ తీయదలచిన కొత్తచిత్రానికి "న్యూయార్క్‌లో ఒకరాజు"అనిపేరు పెట్టారు. ఈ చిత్రానికి స్క్రిప్టు రచనను చాప్లిన్ పూర్తిచేశారు. చిత్ర నిర్మాణానికి ఏర్పాట్లు చేయడానికై ఆయన ఇటీవల లండన్ వచ్చారు.

మాస్కోలో "సాక్రీ" ప్రీవ్యూ

నిరుద్యోగ సమస్యపై బిమల్ రాయ్ నిర్మించిన "సాక్రీ" చిత్రం ఇటీవల మాస్కోలో ప్రీవ్యూ ఇవ్వబడింది. సోవియట్ కళాకారులు, ప్రజాప్రతినిధులనేకులు దీనికి హాజరైనారు.

నాగుల చవితి (తెలుగు)

ఎ. వి. యస్ వారి తెలుగుచిత్రం 'నాగుల చవితి' ఈ నెల 16 వ తేదీ ఆంధ్రదేశంలో సుమారు 30, లేక 40 కేంద్రాలలో విడుదల చేయాలని డిస్ట్రిబ్యూటర్లయిన విజయ పిక్చర్స్ వారు ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రంలో జానకి, జమున, రఘురామయ్య, నాగేంద్రరావు ప్రముఖ పాత్రలు నిర్వహించారు. డైరెక్షన్ చిత్రపు నారాయణమూర్తి. నిర్మాతలు, అరవం, కన్నడ భాషలలోకూడ పై చిత్రాన్ని విడుదల చేశారు.

భలేరాముడు

మద్రాస్ నరసూ స్టుడియోవారు ఇది వరలో బాంబే టాకీస్‌వారు నిర్మించిన హిందీ 'కిస్మత్' చిత్రాన్ననుసరించి తెలుగులో నిర్మించిన చిత్రమే 'భలేరాముడు'. ఏప్రిల్ 6 వ తేదీన ఆంధ్రాలో విడుదల చేస్తామని ప్రకటించారు. డిస్ట్రిబ్యూటరు రాజశ్రీవారు. దీనిలో గుమ్మడి, నాగేశ్వరరావు, కుటుంబరావు, రేలంగి, సి. యస్. ఆర్., చలం, గౌరీనాథశాస్త్రి, సావిత్రి, గిరిజ మొదలగువారు నటించారు. డైరెక్షన్ వేదాంతం రాఘవయ్య.

'జయంమనదే'

రాజశ్రీ పిక్చర్సు తరఫున శ్రీ సుందర్‌లాల్ నహాతా నిర్మించుతున్న 'జయంమనదే', చిత్రం షూటింగ్ త్వరితగతిని జరుగుతున్నది. అంజలి, జానకి, రామారావు, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి నటిస్తున్నారు. దర్శకులు తాతినేని ప్రకాశరావు, సంగీతం ఘంటసాల.

రిపబ్లిక్ ప్రొడక్షన్స్

మద్రాస్‌లో జనవరి 26 న శ్రీ సి. సీతారాంగారు రిపబ్లిక్ ప్రొడక్షన్స్ అనే పేరుతో కొత్తసంస్థను ప్రారంభించారు. సీతారాంగారు లోగడ పూర్ణా పిక్చర్స్ మద్రాస్ ఆఫీసుకు మేనేజరుగా వుండేవారు. వీరి తొలి చిత్రానికి యింకా నామకరణం జరగలేదు. కథావస్తువు సాంఘికం. కథ: ఆత్రేయ. నాగేశ్వరరావు, సి. యస్. ఆర్, నాగయ్య, రాజసులోచన మున్నగువారు నటించనున్నట్లు తెలుస్తున్నది.

అమరజీవి సైగల్ చిత్రం

ప్రసిద్ధగాయకుడు, సినిమానటుడు అయిన శ్రీ కె. యల్. సైగల్ 1947 లో మరణించారు. తన సంగీతంతో ప్రజలను మైమరపించిన సైగల్ స్మృతిచిహ్నంగా శ్రీ బి.ఎన్. సర్కార్ "అమరజీవి సైగల్" చిత్రాన్ని నిర్మించారు. దర్శకత్వం నితిన్ బోస్, రచన బీనాయఘటక్. వీరందరూ సైగల్ జీవితంలో సన్నిహితంగా వున్నవారు.

అచ్చంగుద్దినట్లు సైగల్ పోలికలున్న ఒక కన్నడ నటుడు సైగల్ పాత్రధరించారు. సైగల్‌కి ఖ్యాతి తెచ్చిపెట్టిన పాటలలో కొన్ని ఈ చిత్రంలో పొందు పరచబడతాయి. ఈ నెలలోనే విజయవాడ, తణుకు కేంద్రాలలో విడుదలచేయడానికి గుర్జార్ పిక్చర్స్ వారు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆచార్య భావేని హైదరాబాదు సమీపాన గల పాలమకుల గ్రామంలో కలుసుకొన్నారు.

పిల్లలకథ

కలిమిలేములు

'పాపాయి'

ఆరోజు ఆదివారం కావటంచేత బడికి సెలవు. నేనూ, లక్ష్మి దొడ్లో ఆడుకుంటున్నాము. ఇంతలో స్లీడరుగారమ్మాయి వచ్చి 'శాంతా! శాంతా! మరే... మరే... మేము యివ్వాళ సినిమాకు వెళతాం! నువ్వుకూడ వస్తావా?" అని లక్ష్మివైపు తిరిగి 'ఏమిటే అట్లా చూస్తావ్? నీ మొఖానికి సినిమా కూడ కావాలా?" అంటూ హేళనగా నవ్వడం మొదలెట్టింది. నాకు కోపం వచ్చి 'ఎంకుకురా ధా! లక్ష్మిని అలా తేలిచేస్తావ్? చేతనైతే దానికొక్కదాన డబ్బిచ్చి సినిమా కు తీసుకుపోరాదూ! నీ డబ్బుంటే నీకే వుంటుంది. దానికేమన్నా పెట్టన్నావా? ఊరికే ఎక్కిరిస్తే ఎవరూ పడరు" అన్నాను రోషంగా.

"అబ్బో! దాన్నంటే నీకు తాపం వచ్చిందే. పోనీలే, అవునులేమ్మా!'అని బుంగమూతి పెట్టింది రాధ.

"అదికాదు రాధా! పాపం! లక్ష్మికి డబ్బులేదని అలా మాట్లాడొచ్చా! దానికెంత కష్టంగా వుంటుందో ఆలోచించావా? నిన్నంటే నీవు పడతావా!" అన్నాను మెల్లగా. రాధకు కోపంవచ్చి వెళ్ళిపోయింది. నాకు నిజంగా రాధమీద బలే కోపం వచ్చి ఎలాగైనా రాధని గేలిచేయాలనిపించింది. లక్ష్మివైపు తిరిగితూస్తే లక్ష్మి దిగులుగా కూర్చుని వుంది.

ఊరుకో లక్ష్మి! ఏమీ అనుకోవద్దు అన్నాను. ఊరుకోక ఏంచేస్తున్నాను? నా బదులు నీవే అనవసరంగా దిగులుపడుతున్నావ్! నాకేమీ బాధలేదు! ఇవన్నీ నాకు అలవాటేగా! అని బాధగా నవ్వింది లక్ష్మి. తర్వాత లక్ష్మి వాళ్ళింటికెళ్లిపోయింది.

ఇంకెప్పుడూ అలా అనకుండా రాధకు ఒకసారి బుద్ధిచెపితే బాగుణ్ణు అని ఆలోచించాను. వెంటనే ఓ ఆలోచన తట్టింది. నేను, లక్ష్మిని తీసుకొని సినిమాకెళ్లి అకస్మాత్తుగా రాధకు కనబడితే రాధకు తిక్కకుదురుతుంది అనుకున్నా. అందుకని అమ్మదగ్గరికెళ్లి ఒక రూపాయి యిమ్మని అడిగాను. 'ఎందుకు?' అంది అమ్మ. 'రాధావాళ్ళు సినిమాకు పోతున్నారు నేను కూడ పోతాను' అన్నాను గారాబంగా. 'చాలే! మొన్నసేగా చూసింది? మళ్ళీ అప్పుడేనా? పో! పో! అడుకోపో!" అని కసరి కొట్టింది. ఇక చేసేదేమీలేక ఆలోచిస్తూ పడకగదిలోకి వెళ్ళాను. నాన్నగారు నిద్రపోతున్నారు. కోటు వంకెన తగిల్చివుంది. వెంటనే నాకొక ఆలోచన పుట్టింది. మెల్లగా ఒకరూపాయి కాజేద్దామని కోట్లో చెయ్యిపెట్టి పర్సు తీశాను. ఇంతలో 'శాంతా! దబ్బున యిటారా!" అని అమ్మ కేకేసింది. ఆ కేకతో నాకు పైప్రాణాలు పైన పోయినట్టయింది. ఆ గాభరాలో ఆ పర్సుని నా పెట్టె చాటున పడేసి అమ్మదగ్గరకు వెళ్లాను.

"నువ్వు యీ మిరపకాయలు కాసులపాలు చెయ్యకుండా చూస్తుండు. నే నిప్పుడే నాన్నగారి నడిగి పదిరూపాయలు తెచ్చి పాలమనిషికి యిస్తాను" అంది అమ్మ. నాకు మరీ గాభరా వేసింది - దొంగతనం అప్పుడే బయటపడుతుందని. "నేనడిగి తెస్తాలే అమ్మా!" అన్నాను. కాని అమ్మ వినిపించుకోకుండా వెళ్ళింది. కాసేపటికల్లా నాన్నగారు కేకలు వినుపించాయి. ఇంకెవరున్నారూ? అది